సాక్షి
రంగారెడ్డి

ఆదివారం । 17 । మార్చి । 2024



నలుగురు కేటుగాళ్ల అరెస్టు

కోట్ల విలువ చేసే భూమిపై కన్నేసిన అక్రమార్కులు నకిలీ డాక్యుమెంట్లు, వారసులను సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 8లో▸



'పది' పరీక్షలకు సిద్ధం

సోమవారం నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. 8లో▸

రంజాన్ వేళలు

ఇఫ్తార్ :	సహర్ :
ఆదివారం (సాయంత్రం) 6:32	సోమవారం (ఉదయం) 5:00

న్యూస్‌రీల్

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సురభివాణీదేవి

మొయినాబాద్‌రూరల్: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్సీ సురభివాణీదేవి అన్నారు. మండల పరిధిలోని విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నేషనల్ సర్వీస్ టీం పీవీ నర్సింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా సురభివాణీదేవి మాట్లాడుతూ.. రక్తదానం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిబాబారెడ్డి, డీన్ డాక్టర్ కె.పద్మజ, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీలత, సీనియర్ ఏవో వెంకటాచలం, విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడితే గెలుపు మనదే

చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



మొయినాబాద్‌రూరల్: గ్రామస్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని.. అప్పుడే గెలుపు వరిస్తుందని చేవెళ్ల లోక్‌సభ బీజేపీ అభ్యర్థి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హిమాయత్‌నగర్ చౌరస్తాలోని కంజర్ల కన్వెన్షన్ హాల్ శనివారం ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకసారి అధికారం కోల్పోతేనే బీఆర్ఎస్ పార్టీ గంపగుత్తగా ఖాళీ అయిందని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ 30 ఏళ్ల అధికారంలో లేకపోయినా కార్యకర్తలు, నాయకులు పార్టీ గెలుపు కోసం నిరంతరం ప్రయత్నం చేస్తుండడం అభినందనీయమని అన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి ఎప్పటి కైనా గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులే దొరకడం లేదని.. పక్క పార్టీల వైపు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నాయకులు అంజన్‌కుమార్ గౌడ్, కంజర్ల ప్రకాష్, మల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రకాష్, కొలన్ శంకర్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు పక్కాగా నిర్వర్తించాలి

ఇబ్రహీంపట్నంరూరల్: నోడల్ అధికారులంతా తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం శనివారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, డీజీపీ రవిగుప్తా, ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మేరకు కలెక్టర్ నోడల్ అధికారులతో మాట్లాడారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, పోలీసు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలబడి

150 years



'అ'క్షర సుమమై 'ఆ' బడి వికసించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు, ఓ గవర్నర్‌తో సహా ఎంతో మంది మేధావులను.. ఉద్దండులను అందించింది. ఇక్కడి చదువులమ్మ చెట్టు నీడలో అక్షర శ్రీకారం చేసిన ఎందరో తమ భవితకు బాటలు వేసుకుని విజయతీరాలకు చేరుకున్నారు. దినదిన ప్రవర్ధమానమై నేటికీ తన ప్రత్యేకతలు నిలుపుకొంటూ గ్రామ చరిత్రతో పాటే పాఠశాల ఘనత వహించింది. ప్రస్తుతం 150 ఏళ్ల చరితకు సాక్ష్యంగా నిలిచింది ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల. స్వాతంత్ర్యానికి పూర్వమే ఏర్పాటైన ఈ బడి ఏటా వందలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతోంది.

మొగిలిగిద్ద పాఠశాల వైభవానికి 150 ఏళ్లు

- ఎందరో ఉద్దండులతో అక్షరాలు దిద్దించిన ఘనత
- ఇద్దరు ముఖ్యమంత్రులు, ఓ గవర్నర్‌కు విద్యాబుద్ధులు నేర్పిన విద్యా నిలయం
- పదిహేను పదుల ప్రస్థానం పూర్తి
- ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తుల సన్నద్ధం

సండే స్పెషల్



మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఇన్‌సెట్) వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం

షాద్‌నగర్: షాద్‌నగర్ పట్టణానికి సుమారు 9 కిలోమీటర్ల దూరంలో పరిగి రోడ్డు పక్కన ఉన్న మొగిలిగిద్ద గ్రామం ఎంతో ప్రత్యేకతతో కూడుకుంది. నియోజకవర్గంలోనే ఇది అతిపెద్ద గ్రామం. స్వాతంత్ర్యానికి పూర్వమే ఇక్కడ పోలీస్ స్టేషన్, గ్రంథాలయంతో పాటు మొట్టమొదటి పాఠశాల ఏర్పాటయ్యాయి. చుట్టుపక్కల సుమారు 20 గ్రామాల విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. 1873లో ఈ పాఠశాల నిర్మాణం జరిగింది. నియోజకవర్గం పరిధిలో ఒకే ఒక్క పాఠశాల మంజూరు కాగా చుట్టుపక్కల ఉండే గ్రామాల విద్యార్థులకు చేరువగా ఉంటుందనే ఉద్దేశంతో దాన్ని మొగిలిగిద్దలో ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఏటా సుమారు 500 మంది విద్యార్థులకు అక్షరాలు నేర్పుతోంది. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు దేశవిదేశాల్లో వివిధ హోదాల్లో స్థిరపడి పాఠశాల పేరును నిలబెడుతున్నారు.

నిజాం పాలనలో..

రజాకార్లు, నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన తుర్రేబాజ్‌ఖాన్ అప్పట్లో వారి నుంచి తప్పించుకునేందుకు మొగిలిగిద్దలో తలదాచుకున్నట్లు చరిత్ర చెబుతోంది. తుర్రేబాజ్‌ఖాన్‌కు మొగిలిగిద్ద వాసులు ఆశ్రయం ఇచ్చారన్న విషయం తెలుసుకున్న నిజాం అతడిని హైదరాబాద్ తీసుకెళ్లి ఉరి తీశారని చరిత్రకారులు చెబుతున్నారు. తుర్రేబాజ్‌ఖాన్‌కు ఆశ్రయం ఇచ్చిన గ్రామస్తులు తమకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారనే అనుమానంతో.. వారు ఉద్యమం వైపు మళ్లకుండా విద్యా పరంగా చైతన్యం చేయాలనే ఉద్దేశంతో నిజాం నవాబులు గ్రామంలో 1873లో పాఠశాలను కట్టించారు. మొదట్లో ఉర్దూ మీడియం కొనసాగింది. 1948లో తెలుగు మీడియాన్ని ప్రారంభించారు.

ఉత్సవాలకు సన్నద్ధం

ప్రస్తుతం మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150 వసంతాలను పూర్తి చేసుకుని ఉత్సవాలను జరుపుకొనేందుకు సన్నద్ధమవుతోంది.ఇందుకు తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఆచార్య హరగోపాల్ సోదరుడు శ్యాంసుందర్, సభ్యులు ఆనందీశ్వర్‌రెడ్డి, గంగాధర్ తదితరులను ఎన్నుకున్నారు.

అక్షర యాత్రలో ప్రముఖులు

స్వతంత్ర ఉద్యమకారుడిగా, బహుభాషా కోవిధుడిగా, రచయితగా, హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా 1952–56 మధ్య పని చేసిన బూర్గుల రామకృష్ణారావు ఈ పాఠశాల విద్యార్థి కావడం విశేషం. 1970 దశకంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇక్కడే కొంత కాలం చదివారు. మర్రి చెన్నారెడ్డి కొందుర్గు మండలం రేగడిచిల్కమర్రి గ్రామంలో తన అమ్మమ్మ ఇంట్లో ఉండి రెండు, మూడు తరగతులు ఇక్కడే చదివారని గ్రామస్తులు చెబుతున్నారు. వీరే కాకుండా గతంలో విద్యాశాఖ మంత్రిగా పని చేసిన శ్రీనివాసరావు, ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా పని చేసిన ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం గ్రామ నివాసి సత్యనారాయణరెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త రంగారావు వంటి వాళ్లు ఈ పాఠశాల విద్యార్థులే. ప్రస్తుతం పౌరహక్కుల సంఘం నాయకుడిగా, ప్రొఫెసర్‌గా అందరికీ సుపరిచితుడైన ఆచార్య హరగోపాల్ ఇక్కడే విద్యాబుద్ధులు నేర్చుకున్నారు. ప్రస్తుతం హరగోపాల్ సోదరుడు శ్యాంసుందర్ పాఠశాల అభివృద్ధికి తనవంతు ప్రయత్నం చేస్తున్నారు.

ఆనందంగా ఉంది



పురాతనమైన మొగిలిగిద్ద పాఠశాలకు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. ఎందరో ప్రముఖులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారు. పాఠశాల 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉంది

– సిరాజ్, గ్రామస్తుడు, మొగిలిగిద్ద

భవిష్యత్తుకు పునాది



నేను మొదట్లో పాఠశాలకు వెళ్లినప్పుడు నాకు ఉర్దూలోనే పాఠాలు బోధించారు. 1948లో తెలుగు మీడియం ప్రారంభించారు. మొగిలిగిద్ద పాఠశాల ఎంతో మందికి మంచి విద్యను అందించి భవిష్యత్తుకు పునాది వేసింది.

– హరగోపాల్, ప్రొఫెసర్

ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నాం



అందరి సహకారంతో 150 ఏళ్ల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. తాత్కాలిక కమిటీని ఎన్నుకొని సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నాం. త్వరలో వేడుకలకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తాం.

– శ్యాంసుందర్, వేడుకల కమిటీ గౌరవ అధ్యక్షుడు

సునీత ఔట్.. రంజిత్ ఇన్!





బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్ గూటికి రంజిత్?

- చేవెళ్ల తెరపైకి ఆయన పేరు.. మల్కాజ్‌గిరి రేసులో సునీత
- రోజుకో మలుపు తిరుగుతున్న కాంగ్రెస్ రాజకీయం

సాక్షి, సిటీబ్యూరో: చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచనలో పడింది. వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని పక్కన పెట్టిన అధిష్టానం..తాజాగా బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పేరును పరిశీలిస్తోంది. ఈ మేరకు సంకేతాలిచ్చిన పీసీసీ నాయకత్వం మల్కాజ్‌గిరి స్థానం నుంచి పోటీ చేయాలని సునీతకు సూచించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో చేవెళ్ల రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. చేవెళ్ల ఎంపీ టికెట్ హామీ లభించడంతో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి దంపతులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత చేవెళ్లలో జరిగిన బహిరంగ సభలోనూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కనే నిలబడ్డ సునీత కార్యకర్తలకు అభివాదం చేశారు. దీంతో పరోక్షంగా అభ్యర్థి ఎవరనేది కార్యకర్తలకు సంకేతాలిచ్చారు. ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని కూడా ప్రారంభించిన సునీత నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. మరోవైపు మహేందర్‌రెడ్డి కూడా బీఆర్ఎస్‌లోని తన సన్నిహితుల మద్దతు కూడగట్టేదిశగా మంతనాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను ఈ నెలాఖరులోపు పార్టీలోకి రప్పించేలా తెరవెనుక పావులు కదుపుతున్నారు. అయితే, అనూహ్యంగా రంజిత్‌రెడ్డి తెరమీదకు రావడంతో 'పట్నం' సీటుకు ఎసరొచ్చింది.

తాజాగా మల్కాజ్‌గిరి రేసులో..

చేవెళ్ల స్థానానికి రంజిత్‌రెడ్డి పేరును దాదాపు ఖరారు చేసిన కాంగ్రెస్ హైకమాండ్..సునీతను మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయమని కోరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా రెండు సార్లు ప్రాతినిథ్యం వహించినందున మేడ్చల్ జిల్లాపై మంచి పట్టుందని, ఇది కలిసివస్తుందని కాంగ్రెస్ నాయకత్వం అభిప్రాయపడుతోంది. దీనికితోడు బలమైన సామాజికవర్గం, మహిళ కూడా కావడంతో నగర ఓటర్ల మద్దతు లభిస్తుందనే అంచనా వేస్తోంది. అయితే, సునీత మాత్రం మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసే విషయంలో సందిగ్ధంలో పడ్డట్లు తెలుస్తోంది. చేవెళ్ల లోక్‌సభ సెగ్మెంట్ అన్ని విధాలా బాగుంటుందని, స్థానికతకు తోడు బలమైన కేడర్, గ్రామీణ ప్రాంత ఓటర్లతో ఉన్న విస్తృత పరిచయాలు గెలుపు తీరాలకు చేరుస్తాయనే ధీమాతో ఉన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గం పూర్తిగా పట్టణ ఓటర్లతో మిళితం కావడం..దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు స్థానాల్లో ఇదొక్కటి కావడం..కొత్త సెగ్మెంట్ కావడంతో ప్రచార నిర్వహణ కూడా అంత ఈజీ కాదనే భావనలో ఉన్నట్లు తెలిసింది.

రూటు మార్చిన రంజిత్

సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చారు. గులాబీ అధిష్టానం ఆయన అభ్యర్థిత్వానికి ఓకే చెప్పినప్పటికీ ఆయన మాత్రం పోటీకి విముఖత చూపారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం అనంతరం రంజిత్ మనసు కాంగ్రెస్ వైపు మళ్లింది. ఈ పరిణామాలను గమనించిన గులాబీ బాస్..చేవెళ్ల టికెట్‌ను రంజిత్‌కు ఇస్తున్నట్లు అన్ని సీట్లకంటే ముందే ప్రకటించారు. మాజీ మంత్రి పట్నం దంపతులు, మాజీ ఎమ్మెల్యే తీగల, ఆయన కోడలు రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పడం.. కొందరు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌తో టచ్‌లోకి వెళ్లడంతో పోటీకి సంశయించారు. బీఆర్ఎస్ అధిష్టానానికి కూడా దూరం పాటించారు. ఈ నేపథ్యంలో గులాబీ దళపతి కేసీఆర్.. ఇటీవల రంగారెడ్డి జిల్లా నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్‌ను అభ్యర్థిగా ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థిత్వంపై సస్పెన్స్ వీడింది. అయితే, ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న రంజిత్‌రెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదిపి కాంగ్రెస్ తరుపున పోటీకి రెడీ కావడం..పీసీసీ కూడా పచ్చజెండా ఊపడం ఉమ్మడి జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



మహిళా ఉద్యోగులను సత్కరిస్తున్న కలెక్టర్ శశాంక

మహిళలు అత్యున్నత స్థాయికి ఎదగాలి

- కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం రూరల్: ఆడపిల్లలకు సరైన విద్యానందిస్తే ఆర్థిక స్వావలంబన అదే వస్తుందని కలెక్టర్ శశాంక అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, విద్య, క్రీడారంగంలో ప్రతిభ కనబర్చిన బాలికలను గుర్తించి మొత్తం 105 మందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో పాటు నగదు అందజేసి సత్కరించారు. వీరితో పాటు ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు, విద్యారంగంలో రాణించి ఎంఎన్‌సీ కంపెనీల్లో పని చేస్తున్న ఆర్తియాదవ్, శ్రీయ, గాయత్రిలను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు వంద రూపాయలు సంపాదించే స్థాయి నుంచి అత్యుత్తమ సంపాదన కలిగిన ఇంటి వరకు నడిపే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి మగాడి విజయం వెనుక ఓ స్త్రీమూర్తి ఉంటుందని, తన విజయం వెనుక తన తల్లి ప్రోత్సాహం ఎంతో ఉందని గుర్తు చేశారు. అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం ప్రతిపత్తితో ఎదగాలని అన్నారు. స్వీయ ఆలోచనలు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి పద్మజ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

చేవెళ్ల: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, దీనిని సాధించుకునేందుకు ఐక్యంగా కలిసి రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మాదిగ, మాదిగ ఉపకులాలు, అనుబంధ కమిటీల సభ్యులతో లోక్‌సభ స్థాయిలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంద కృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లేకపోవటంతో ఇన్నాళ్లు విద్య, ఉద్యోగాల్లో మాదిగలకు అన్యాయం జరుగుతూ వస్తోందన్నారు. వర్గీకరణకు బీజేపీ ప్రభుత్వం సానుకులంగా ఉందని చెప్పారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సభలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కేంద్ర కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గోబే నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేశారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని, అందుకే మాదిగలు, ఉపకులాలు ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలపాలని సూచించారు. చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగల ఎన్నో ఏళ్ల కల తీరే సమయం దగ్గరలోనే ఉందని, దీనిని నిజం చేసుకునేందుకు అంతా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ, కాడిగల్ల ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు శంకర్‌రావు, ఎంసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, రాష్ట్ర కార్యదర్శి, ఎంఎస్‌పీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

చెరువుల 'చెర' ఏల?

- రక్షణకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయండి
- న్యాయ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- శాస్త్రీయ పద్ధతిలో ఎఫ్‌టీఎల్/బఫర్‌ను నిర్ణయించాలి
- శిథిలాలు, చెత్త వేస్తే జరిమానా విధించే వ్యవస్థ ఉండాలి
- గ్రేటర్ చెరువుల సమస్యలపై హైకోర్టుకు కమిటీ నివేదిక
- మూడు రోజులపాటు నగరంలోని 13 చెరువుల పరిశీలన

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని చెరువుల రక్షణకు పలు చర్యలు చేపట్టాలని హైకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ సూచించింది. ఆక్రమణలు సహా ఇతర వివాదాల పరిష్కారానికి ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలని, ఎఫ్‌టీఎల్/బఫర్ నిర్ధారణ శాస్త్రీయంగా నిర్ణయించాలని, శిథిలాలు, చెత్తవేస్తే జరిమానా విధించే వ్యవస్థ ఉండాలని అభిప్రాయపడింది. 3 రోజుల పాటు నగరంలోని 13 చెరువులను పరిశీలించిన డిప్యూటీ సొలిసిటర్ జనరల్(డీఎస్‌జీ) గాడి ప్రవీణ్ కుమార్, రెవెన్యూ జీపీ శ్రీకాంత్‌రెడ్డి, కమిటీ/అడ్వొకేట్ కమిషనర్లు నివేదికను హైకోర్టుకు అందజేసింది. ఒక్కో చెరువు వారీగా సమస్యలను ఫొటోలతో సహా నివేదికలో పొందుపర్చింది. హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు ఆక్రమణ గురవుతున్నాయని, శిఖంను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని.. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ గమన సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ సి.దయాకర్ 2007లో హైకోర్టుకు లేఖ రాశారు. ముఖ్యంగా దుర్గం చెరువు, సున్నం చెరువు, పెద్ద చెరువు, పిర్జాదిగూడ, దామర చెరువు, దుండిగల్, చిన రాయుని చెరువు, గంగారం పెద్ద చెరువు, మేడికుంట చెరువు, హస్మత్‌పేట, బావురుడ చెరువు ఆక్రమణలకు గురై పూర్తిగా కుంచించుకుపోయాయని పేర్కొన్నారు. ఈ లేఖను న్యాయస్థానం రిట్ పిటిషన్‌గా విచారణ స్వీకరించింది. గత విచారణ సందర్భంగా కమిటీని ఏర్పాటు చేసి.. 13 చెరువుల పరిస్థితిపై నివేదిక అందజేయాలని డీఎస్‌జీ, జీపీ కమిటీని ఆదేశించింది. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కమిటీ నివేదికను హైకోర్టుకు అందజేసింది.

తనిఖీ చేసిన చెరువులు ఇవి..

దుర్గంచెరువు (మాదాపూర్), సున్నంచెరువు (అల్లాపూర్), మేడికుంట (నానక్‌రాంగూడ), గోసాయి కుంట (గౌలిదొడ్డి), పెద్దచెరువు (నల్లగండ్ల), పెద్ద చెరువు (గంగారామ్), మద్దెలకుంట (బైరామల్‌గూడ), నల్లచెరువు (ఉప్పల్), పెద్దచెరువు (ఫిర్జాదిగూడ), అంబీర్‌చెరువు (కూకట్‌పల్లి), చిన్నదామర చెరువు (దుండిగల్), చిన్న నారాయణయుని చెరువు (అల్వాల్), బోయిన్‌చెరువు (హస్మత్‌పేట్)

ముఖ్యంగా పరిశీలనకు వచ్చినవి..

- శిథిలాలు పేరుకుపోవడం, చెత్తాచెదారాన్ని తొలగించకపోవడం కారణంగా చెరువులు పూడుకుపోయాయి.
- చుట్టూ ఈ పూడిక కారణంగా చెరువుల వైశాల్యం క్షీణిస్తూ వచ్చింది.
- నాలాలు, కనెక్టింగ్ చానెళ్లలో ఆక్రమణలు, డంపింగ్ సమస్య తీవ్రంగా ఉంది.
- పర్యవేక్షణా యంత్రాంగం ఈ విషయాన్ని పట్టించుకోలేదు.
- కొన్నిచోట్ల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని భావించినా చట్టపరమైన వివాదాలు వారికి అడ్డంకిగా మారాయి.

ఆక్రమణ, కాలుష్యం తగ్గించడానికి సూచనలు

- చెరువులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి హైకోర్టులో గ్రీన్ ట్రిబ్యునల్/ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలి.
- పట్టా భూములపై ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్)/బఫర్ కోసం ప్రాథమిక నోటిఫికేషన్లు శాస్త్రీయ పద్ధతిలో ఉండాలి. భవిష్యత్‌లో వివాదాలను నివారించడానికి పట్టాదార్లకు నోటీసు అందించిన తర్వాతే నోటిఫికేషన్లు ఉండాలి. ఎఫ్‌టీఎల్/బఫర్ కోసం ప్రతిపాదించిన పట్టా భూములకు భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడం లేదా సదరు భూ యజమానులకు ప్రత్యామ్నాయంగా మరోచోట భూములను అందించాలి.
- ఒకవేళ ఇప్పటికే ప్రాథమిక నోటిఫికేషన్లను ప్రచురిస్తే.. దానిపై శాస్త్రీయ, సరైన సమీక్షను నిర్వహించవచ్చు. ఇది ఎఫ్‌టీఎల్‌కు భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సక్రమంగా నిర్వహణ ఉండేందుకు దోహదం చేస్తుంది.
- శాస్త్రీయత కోసం అధికారులు గ్రామ పటాలు, చెరువుల ఆకృతులు, ఆన్ సైట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి.
- ఆక్రమణకు పాల్పడినా, చెరువుల్లో కాలుష్య కారకాలను వదిలినా జరిమానా విధించాలి. దీని కోసం నీటి పారుదల శాఖలో నిర్దిష్ట విభాగాన్ని నెలకొల్పి అధికారాలు ఇవ్వాలి.



మృతి చెందిన బీజీరెడ్డి

కారు బోల్తా పడి.. ఆర్టీసీ మాజీ ఉద్యోగి దుర్మరణం

షాద్‌నగర్‌రూరల్: కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఆర్టీసీ మాజీ ఉద్యోగి దుర్మరణం పాలైన ఘటన శనివారం ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ శివారులోని టోల్‌ప్లాజా సమీపంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ శరత్‌కుమార్ కథనం ప్రకారం.. షాద్‌నగర్ ఆర్టీసీలో సుదీర్ఘకాలంగా పని చేసిన బి.గోవర్ధన్‌రెడ్డి (73) పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆర్టీసీ కార్మిక నాయకుడిగా ఆయన పట్టణవాసులకు బిజి.రెడ్డిగా సుపరిచితులు. ఆర్టీసీలో రిటైర్మెంట్ తీసుకున్న తరువాత బిజి.రెడ్డి కొంత కాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. శనివారం ఆయన కారు నడుపుతూ హైదరాబాద్ నుంచి స్వగ్రామమైన జడ్చర్లకు వెళ్తున్నాడు. కారు రాయికల్ టోల్‌ప్లాజా సమీపంలోకి రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయపడిన బిజి.రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ శరత్‌కుమార్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీంతో గోవర్ధన్‌రెడ్డి మృతితో షాద్‌నగర్ ఆర్టీసీ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి బంధువు శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

నలుగురు కేటుగాళ్ల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమణగౌడ్, సీఐ, ఎస్‌ఐ, తదితరులు

- నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమి కాజేసే కుట్ర
- యజమాని బతికుండగానే డెత్ సర్టిఫికెట్

చేవెళ్ల: కోట్ల రూపాయల విలువ చేసే భూమిపై కన్నేసిన అక్రమార్కులు నకిలీ డ్యాకుమెంట్లు, వారసులను సృష్టించి తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. భూ యజమాని ఫిర్యాదు చేయటంతో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నకిలీ పత్రాలు తయారు చేసే ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 334, 335ల్లో కాకినాడకు చెందిన ముల్లపూడి వీర వెంకట సత్యనారాయణరావు అతని స్నేహితులు కలిసి 5 ఎకరాల 12 గుంటల భూమిని 2005లో ప్రోగ్రెసివ్ అగ్రో సర్వీస్ అనే ఫామ్‌ను ఏర్పాటు చేసుకొని దీని పేరుపై భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమి గురించి తెలుసుకున్న కాకినాడ, విజయవాడ, మచిలీపట్నంకు చెందిన కొందరు వ్యక్తులు ఎలాగైనా కాజేసేందుకు కుట్ర పన్నారు. ఈ భూమికి సంబంధించి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారు. బతికిఉన్న ముళ్లపూడి వీరవెంకట సత్యనారాయణరావు 2014లో చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్‌ను సృష్టించటంతో పాటు అతని వారసుడిగా ముదాగుల వరప్రసాద్ అనే వ్యక్తికి నకిలీ ఆధార్ కార్డును తయారు చేశారు. ఇతని ఆధారంతో భూమిని మరో నలుగురు పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. విషయం తెలుసుకున్న అసలు భూ యజమాని వీర వెంకటసత్యనారాణరావు శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు కాకినాడ, విజయవాడకు వెళ్లి వారి పేర్లు, ఫామ్ గురించి విచారించగా వారు చేసిన మోసం బయటపడింది. వారిని విచారించగా నేరం అంగీకరించారు. పోలీసులు దేవగునుగల రామవీర వెంకటవరప్రసాద్, పరుశురాం, పార్థసారథి, పోతునూరి శ్రీనాథ్, విజయభార్గవన్‌లను అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధం ఉన్న మరికొంత మంది వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారిని కూడా త్వరలో పట్టుకొని అరెస్ట్ చేస్తామని పోలీసులు వివరించారు. కార్యక్రమంలో సీఐ హబీబుల్లాఖాన్, డీఐ నాగరాజు, ఎస్‌ఐ సంతోష్‌రెడ్డిలు ఉన్నారు.

'పది' పరీక్షలకు సిద్ధం

- రేపటి నుంచి ఎగ్జామ్స్
- 829 పరీక్ష కేంద్రాలు.. 1.74 లక్షల విద్యార్థులు హాజరు
- పకడ్బందీగా ఏర్పాట్లు
- ఐదు నిమిషాలు దాటితే అనుమతి నిరాకరణ



సాక్షి, సిటీబ్యూరో: పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సర్వ సిద్ధమైంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. సీసీ కెమెరాల నిఘా నడుమ పరీక్షల నిర్వహణ కొనసాగే విధంగా చర్యలు చేపట్టారు. ఒక పరీక్ష కేంద్రంలో సుమారు 200 నుంచి 240 మంది విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్షలు జరుగనున్నాయి.

1.74 లక్షల మంది విద్యార్థులు

గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి–మేడ్చల్ జిల్లాల పరిధిలో 1,74,365 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందుకోసం సుమారు 829 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రానికి ఒకరి చొప్పున చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులను కేటాయించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు.

ఐదు నిమిషాల వరకు ఓకే..

నిర్దేశించిన సమయం కంటే ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. ఇంతకు మించి లేటుగా వస్తే మాత్రం పరీక్ష కేంద్రంలోకి పంపించబోమని స్పష్టం చేశారు. చివరి నిమిషంలో ఇబ్బంది తలెత్తకుండా విద్యార్థులు పరీక్షా సమయాని కంటే ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని విద్యాశాఖాధికారులు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుతో పాటు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు కానుంది. పరీక్ష కేంద్రాలకు సమీపంలోగల అన్ని జిరాక్స్ సెంటర్లను పరీక్ష సమయంలో మూసివేసే విధంగా చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, తాగునీటితోపాటు వేసవి కావడంతో ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేశారు.

PUBLIC NOTICE

General public is hereby informed that my client **SRI BALIJEPALLI MOULI, S/o KANAKARAO**, R/o. Rajendranagar, R.R.District, Telangana has entered into an agreement of sale for **purchase of the Land admeasuring 265 Sq. yards, Plot No.2, Aura Venture, comprised in Survey No.109 (Part) situated at Chevella Village & Mandal, Ranga Reddy District**, from its Owner **Mr. SUMIT JHUNJHUNWALA, S/o. ASHOK JHUNJHUNWALA**, R/o New Delhi, **Represented by Sri K VR Rao, S/O Late Shri KS Rao**, R/o. Krishna Nagar Colony, Secunderabad Telangana.

Any person(s), Banks, Financial Institutions, Govt. Dept., having any objection over the above said property may approach the undersigned **within (07) Seven days with all relevant documents** from the date of this publication no claim will be entertained, thereafter my client will proceed for registration.

Ayesha Iram Advocate
HIGH COURT OF TELANGANA
Off: H.No. 10-5-2/1/23, Masab Tank, Hyd., TS.
7993346494 / 9700337017

PUBLIC NOTICE

It is hereby informed to all the General Pubic that my clients G.ANASUJA Died per L.R's and others had filed the suit with O.S.No. 40 of 2023 on the file of the Hon'ble I Additional District Judge, Ranga Reddy District At: L.B.Nagar against B.Janardhan Reddy, SARK Projects Housing LLp rep.by Telidevara Ravi Kumar, RIGHT PROJECTS REP.BY K.SAI SUMAN and others for Partition and Seperate Possession in respect of Schedule-A to K Properties i.e., Land Admeasuring Ac.0.20 Gts in Sy.No.3, Ac.1.21 Gts in Sy.No.11, Ac.1.16 Gts in Sy.No.12, Ac.0.29 Gts in Sy.No.13, Ac.0.36 Gts in Sy.No.14, Ac.3.12 Gts in Sy.No.44/1, 44/3 and 44/4, Ac.0.39 Gts in Sy.No.256, Ac.0.30 Gts in Sy.No.260, Ac.0.35 Gts in Sy.No.261, Ac.0.33 Gts in Sy.No.262, Ac.0.18 Gts in Sy.No.264, all are situated at Kondakal Village, Shankarpally Mandal, Ranga Reddy District. The said suit is pending for adjudication.

That being so it is reliably learnt by my clients as the Defendants i.e., B.Janardhan Reddy, SARK Projects Housing LLp rep.by Telidevara Ravi Kumar, RIGHT PROJECTS REP.BY K.SAI SUMAN and others of the above suit is making efforts to alienate the Schedule Property suppressing the factum of pendency of suit. As such the general pubic are hereby cautioned not to make any negotiations with regard to schedule property with the above said Spark projects housing LLp B.Janardhan Reddy and others or their agents as the matter is subjudiced before the Hon'ble I Additional District Judge, Ranga Reddy District At: L.B.Nagar in O.S.No. 40 of 2023. Even after this Notice if any person or persons proceeds for the same, they will be doing so at their own risk and consequences. Hence this Notice.

Sd/-
KOSNAM AMARNATH REDDY, Advocate,
Flat No.502, Uma Nivas, Indraprastha Colony, Rock Town, L.B.Nagar, Hyderabad - 500 068, Phone: 9440296596

ST. PAUL'S HIGH SCHOOL
(ENGLISH MEDIUM)
KAMMAGUDA, TURKAYAMJAL, R.R. DIST., TELANGANA-501510

TEACHERS WANTED

Trained (B.Ed/ M.Ed/ T.T.C/ Montessori/ DLIS) and Experienced Teachers for a Reputed Institution with fluency in English to teach the K.G. Section, Primary & High School & also teach IIT for the next Academic Year 2024-25

1. N.B the School is 10 KM from L.B Nagar on Nagarjuna Sagar Road.
2. Salary is Negotiable

Fr. B. ALBERT (Correspondent)

Send in your Resume to : stpaulshighschool_emjala@yahoo.in

Contact: **8106557353** (8:00 am to 12:30 pm)

హెచ్చరిక నోటీస్ ప్రకటన

హెచ్చరిక ఇందు మూలముగా సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా మొగలిగిద్ద గ్రామము, ఫరూఖ్ నగర్ మండలము చెందిన టి.కె. లంకాల వెంకట అనంత రెడ్డి వారసులు అయిన, టి.కె. లంకాల రఘునందన్ రెడ్డి, టి.కె. లంకాల [illegible] రెడ్డి, టి.కె. లంకాల [illegible] రెడ్డి, లంకాల [illegible] రెడ్డి, టి.కె.Smt. R.[illegible] రెడ్డి, Smt. A. [illegible] రెడ్డి, Smt. S.Y. [illegible] రెడ్డి గార్లు తెలంగాణా హైకోర్టు, (District) జిల్లా కోర్టు, (Joint Collector) జాయింట్ కలెక్టర్ కోర్టు, కలెక్టర్ కోర్టు, R.D.O కోర్టు, నందు ఒకరిపై ఒకరు కేసులు వేసుకొన్నారు. ఆ కేసుల వివరాలు, కేసులు: 1) O.S No. 12 of 2022, సర్వే నంబర్ (Sy.No.) 1,52,151,154,158, కంచిపనం గ్రామం, 2) O.S. No. 278 of 2022, సర్వే నంబర్ (Sy.No.) 515, ఎలికట్ట గ్రామం, 3) O.S. No. 201 of 2019, సర్వే నంబర్ (Sy.No.) 79, మొగలిగిద్ద గ్రామం, 4) Crime No. 326 of 2017, సర్వే నంబర్ (Sy.No.) 79,81,82 మొగలిగిద్ద గ్రామం, 5) Crime No. 64 of 2020, సర్వే నంబర్ (Sy.No.) 54, 57,58,59,67,68,69 కంచిపనం గ్రామం, 6) CCCA 48 of 2008, H.No.10-3-296, Humayun Nagar Houre, Hyderabad, 7) W.P 6059 of 2020, సర్వే నంబర్ (Sy.No.) 54,57,58, 59,67, 68,69 కంచిపనం గ్రామం, 8) FI/5406 of 2017, సర్వే నంబర్ (Sy.No.) 79,82 మొగలిగిద్ద గ్రామం, 9) B/ROR/128/2018, సర్వే నంబర్ (Sy.No.) 79,82 మొగలిగిద్ద గ్రామం, 10) B/1200/2018, సర్వే నంబర్ (Sy.No.) 79,82 మొగలిగిద్ద గ్రామం, 11) B/ROR/ 7149/ 2012-B/3070/2017, సర్వే నంబర్ (Sy.No.) 54,67,68,69,155 కంచిపనం గ్రామం, 12) B/ROR/3258/2013, సర్వే నంబర్ (Sy.No.) 162 కంచిపనం గ్రామం, 13) Case No. F2/138/2017, [illegible] సర్వే నంబర్లు 416, 4 [illegible]. [illegible]

[illegible] Civil/Criminal (పౌర / నేరస్తుడు) చర్యలు తీసుకొంటాము అని హెచ్చరిస్తున్నాము. ఇది తెలియ జేయనైనది.

Sd/- **GANESH BHARADWAJ & GUBBA VAMSHI KRISHNA** ADVOCATES,
#FLAT No. 102, First Floor, Vamshiram Jyothi Habitat, Road No. 11, T Grill Lane, Kakateeya Hills, Madhapur, Hyderabd - 500 081. Cell: 8099770004

హెచ్చరిక నోటీస్ ప్రకటన

హెచ్చరిక ఇందు మూలముగా సమస్త ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా కంచిపనం (గ్రామము), ఫరూఖ్‌నగర్ (మండలం)కు చెందిన [illegible] రెడ్డి S/o Late L.[illegible] అనంత రెడ్డి గారికి 1) ముంబాయికి చెందిన L.[illegible]రెడ్డి S/o Late [illegible] రెడ్డి నోటరీ Doc No 322/2008 తేది.30-4-2008 నాడు GPA ఇవ్వడం జరిగినది. 2) ముంబాయికి చెందిన శ్రీమతి L.[illegible] W/o Late L.[illegible] రెడ్డి నోటరీ Doc No 187&169/2008 తేది.29-3-2008 నాడు ముంబాయిలో GPA ఇవ్వడం జరిగినది మరియు Notary Registration 4452/2008, తేది.29-3-2008 [illegible] GPA ఇవ్వడం జరిగినది. 3) బెంగుళూరుకు చెందిన శ్రీమతి S.Y. [illegible]రెడ్డి W/o Late S.Y.[illegible]రెడ్డి Sub-Register office నందు సర్టిఫికెట్ నెం. IN-KA[illegible] R, Unique Doc.No.SUBIN-KAKABNCSL[illegible]R తేది.23-7-2019 ద్వారా GPA ఇవ్వడం జరిగినది. నోటరీ రిజిస్ట్రేషన్ 158/19, తేది.23-7-2019 ద్వారా GPA ఇవ్వడం జరిగినది. 4) బెంగుళూరుకు చెందిన శ్రీమతి [illegible]రెడ్డి W/o Late A.[illegible]రెడ్డి గారి Sub-Register office నందు సర్టిఫికెట్ నెం.IN-KA[illegible]K, Unique Doc.No SUB N-KAKAKSF-CL[illegible]K తేది.03-12-2012 మరియు నోటరీ ద్వారా నోటరీ Reg.No.116212, తేది.04-12-2012 నందు GPA ఇవ్వడం జరిగినది. [illegible]

1) L.[illegible]రెడ్డి GPA రద్దు పత్రాల కోసం పోస్టు ద్వారా RM511862725IN మరియు RM511862654IN తేది.09-10-2023 నాడు L.[illegible]రెడ్డి గారికి పంపడమైనది. తేది.12-10-2023 నాడు [illegible]. 2) శ్రీమతి L.[illegible] గారు GPA రద్దు పత్రాల కోసం పోస్టు ద్వారా RM511862725IN మరియు RM511862654IN తేది.09-10-2023 పోస్టు ద్వారా పంపడమైనది. తేది.12-10-2023 నాడు [illegible]. 3) శ్రీమతి [illegible]రెడ్డి GPA రద్దు పత్రాల కోసం L.[illegible]రెడ్డి గారికి పోస్టు ద్వారా RK414530[illegible]IN తేది.11-09-2023 నాడు పంపడమైనది. తేది.14-09-2023 నాడు [illegible]. 4) శ్రీమతి [illegible]రెడ్డి GPA రద్దు పత్రాల కోసం పోస్టు ద్వారా RK941452[illegible]IN తేది.11-09-2023 నాడు పంపడమైనది. తేది. 14-09-2023 నాడు [illegible]. [illegible] Civil/Criminal చర్యలు తీసుకుంటాము అని హెచ్చరిస్తున్నాము.

Sd/- **GANESH BHARADWAJ & GUBBA VAMSHI KRISHNA** ADVOCATES,
#FLAT No. 102, First Floor, Vamshiram Jyothi Habitat, Road No. 11, T Grill Lane, Kakateeya Hills, Madhapur, Hyderabd - 500 081. Cell: 8099770004

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ Dear Science and Maths Teachers around Himayat Nagar "To scale Greater Heights" in your career WhatsApp your details on 6309824365 [HA-13617]

Real Estate

■ సాయిజనచైతన్య హౌసింగ్॥ గుంటూరు గోరంట్ల, పెదకాకాని, వెనిగండ్ల, జనచైతన్య, భ్రమరాంబపురం, సొసైటీ ప్లాట్లు కొనబడును/అమ్మబడును. సంప్ర॥ 9030005005, 9000630146 [G-786180]

■ MAHESHWARAM Real Estate We Buy old DTCP and HMDA Resale Plot in Maheshwaram, Mansanpally, Nagaram, Tukkuguda, Shamshabad 9908224832, 7288992087 [HA-1801]

BUILDING & CONSTRUCTIONS

■ 48/- sq.ft కి Export క్వాలిటీ గ్రానైట్ హైదరాబాద్‌కి అతి దగ్గరలో సొంత క్వారీ, ఫ్యాక్టరీ & లాజిస్టిక్స్ సౌకర్యాలతో. ఫోన్: 9618341999. [HA-96826]

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ SFT రేట్లలో గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 8142364118. [H-799706]

COMMERCIAL

■ Commercial & Residential Space For Rent in Saroornagar, near Shiva Ganga Theatre Independent House 4 BHK 4400 sft ground and First Floor with Parking and at Malakpet near PVR Theatre 2 BHK at 3rd and 4th Floor Cell: 9949470931, 9393314263 [HA-09896]

FLAT FOR SALE

■ కొత్తగూడెం గౌతమ్‌నగర్ ఏరియాలలో 3 అంతస్తుల బిల్డింగ్ విడివిడిగా లేదా G+3 మొత్తం కలిపి అమ్మబడును. పడమర ఫేస్, కొత్త డబుల్ బెడ్ రూమ్‌ప్లాట్లు,కబోర్డ్స్,బ్యాంక్‌లోన్. 9398923124 [G-1450]

■ HMDA Uppal Bus depot Near Medipally D-Mart Beside 60,120,214 Sqy Plots & Houses, Each Floor 1150 Sft, 1500 Sft, 1700 SFT(24Flats) Ready to Occupy Ph: 9985191111 [H-804766]

■ New Duplex Houses At Mallapur Balapur &Deluxe 2BHK Flats @ Prasanthi hills, Meerpet. Ready To Occupy. Bank Loans Available. Ph: 9290751214 / 9246547274. [H-800455]

■ 2&3BHK Ready to Occupy Flats Sale @Dhatu nagar Near BDL Midhani. Individual Building for Rent @L.B Nagar, Nandhills G+3, 10,000sft, Lift. Contact: 9949841333 [H-804825]

■ Manikonda : Gated Community, 2 BHK (1350 S.ft) Flat for Sale in Elegant Flotilla (E-404). Rs. 95 Lakhs Negotiable ✆ 87905 54433 [B-3140]

■ Affordable 3BHK Flats Near Infosys, Pocharam. Possession with in 6 Months. Gated Community, Modern Amenities, Visit Model Flats. Call: 08069045559 [H-804906]

HOUSE FOR SALE

■ Premium Triplex Residential House 267 Sq.yards, 5800 Sq.ft, Price: 6 Crores N/E Corner, 4 Car Parking, Fully Furnished LB Nagar. Agents & Brokers Do Not Call: 7989463460 [HA-161]

■ Shivananda Puri Colony, Nagaram, ECIL, G+1 2 BHK, +2 BHK W.F. 150 yds, 2500 Sft, 1.20 cr. N/S 175 yds, 2800 Sft, 1.40 cr. 100% V.Ready to Occ. Ph: 9394837211, 9676621311 [HA-1875]

■ Badangpet, Meerpet: House in 133 yards @ Badangpet - 68 Lakhs & 150 yards House @ Meerpet - 98 Lakhs: ✆ 88868 79364 / 96765 97984 (WP) [B-3165]

■ House for sale @1.10 crores 167 sq. Yds No.97, Road No.3 Venkateshwara colony,Badangpet. Ph. 9618959945 [HA-09921]

■ Indp House G+1, E/F 152Sq.yrds 14yrs Old With Bank Loan Rents 24000/- Per Month. At Mallapur-Nacharam. Ph: 9948404499 [HA-13613]

FARM LANDS 100 ACRES @ YADADRI JANAGAON 2900/- FREE Fencing & Gate DREAM HOMES REALTY 8500100524 ✆ 9542415599

LAND FOR SALE

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 6 ఎకరాల భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 63094 13937 [V-1936]

PLOT FOR SALE

■ గజం కేవలం 2500/– మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. ఫోన్: 8919577389. [HA-9980]

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 18,500/- సంప్ర: ✆ 93906 65999 [B-237]

■ బాలాపూర్ చౌరస్తా దగ్గరలో శ్రీసాయి నగర్ కాలనీ ఫేస్–I లో 150 గ॥లు W/F 120 గ॥లు E/F ప్లాట్లు అమ్మకానికి కలవు. LRS Paid. ఫోన్: 9393333700. [H-804762]

■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. [H-799917]

■ విజయవాడ హైవేకు 7 KM నెర్రపల్లి దగ్గరలో ఫామ్ ల్యాండ్ ప్లాట్లు @ 6999/– 17 రకాల చెట్లుతో Nr.ORR, రామోజీ ఫిల్మ్ సిటీ & HMDA ప్లాట్స్ ధర్మోజీ గూడలో. 8919521646 [HA-1045]

■ 5 లక్షలకే DTCP & Rero అప్రూ॥ ప్లాట్లు, కాంపౌండ్ వాల్, క్లబ్‌హౌస్ పార్క్, స్విమ్మింగ్ పూల్, డ్రైనేజీ, రోడ్లు, ఎలక్ట్రిసిటీ సకల సదుపాయాలు, జనగామ సమీపంలో. ఫోన్: 9100945606 [H-799777]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్ లేఅవుట్‌లో 40 ft BT రోడ్లు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6500/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983, 99498 60840 [V-1937]

■ Reddy Enclave, Alwal 220 Sq. yds North Facing Plot for Sale LRS Applied, Full fledged colony Contact: 9246150734 [HA-804826]

■ 150 Sqyd Plot for Sale @ Moinabad X Road East Facing Well Develop Area. Just 300 Mtrs from Highway. Per Sqyd 28,000/- Ph: 9393930600 [H-799718]

■ Gandipet: 900Sqyds, Commercial Plot for sale West facing, 30ft Rd, 130 ft Road facing, Clear property. 9885271600 / 9182559677 [H-787820]

■ LB nagar, Chitra layout, HUDA, gated community, 620 Sqyds plot, 80 ft Road, Clear property. 9885271600 / 9182559677 [H-787819]

■ LB Nagar: CHINTALAKUNTA - Adjacent to FCI Colony 289 Square Yards Open Plot Good Residential Locality. Contact: 9347336161. [H-799918]

■ Sulthanpur ORR Exit 04, Behind Medical Device Park Plot 205 Sqyds. East @ 19,000 Per Sq.Yard. Contact: 9000928007 [H-799782]

■ Farm Plots@2,250/- per sqy Nr Balanagar, Bangalor Highway DTCP Norms, R zone, Fruit plantation, Red soil, Gtd Commt. Ph: 9652860980 [HA-31646]

PROPERTY FOR SALE

■ దిల్‌సుఖ్‌నగర్‌లో రన్నింగ్‌లో ఉన్న రెండు రీడింగ్ రూములు / స్టడీ హాల్స్ అమ్మకానికి కలవు. స.నెం. ✆ 76619 19861 [B-3142]

SHOP FOR SALE

■ సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర, రేతిఫైల్ బస్టాప్ ఎదురుగా 310, 315, 330, 383, 395 చ॥ అడుగుల షాపులు అమ్మకం లేదా రెంట్‌కు సిద్ధంగా కలవు. మొబైల్ షాప్/టిఫిన్ సెంటర్/ఈ–సేవ/ఆఫీస్/సెలూన్/బ్యూటీ పార్లర్/బ్యాంక్ ఏటిఎం లకు అనుకూలం. కాల్ : 8885870000, 9000856222 [HA-13616]

VILLA FOR SALE

■ Golden Leaves Villas 200 Sq.yds 2600 sft, G+1, 3 BHK, Fathulguda, Jaipur Colony, Bandlaguda Road, Nagole. Negotiable. PH: 9963986181 [H-799769]

VILLA PLOT FOR SALE

■ 101 Acres Projects: HMDA & DTCP Approved Villa Plots Rs. 8,499 To 17,999 @ Nandi Vanaparthi and Meerkhanpet Ph: 9900043444 / 9966632101. [HA-1344]

Services

■ మీరు కోర్టు కేసులతో బాధపడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS. L.B.Nagar, Hyd. 7893011777 [HA-1563]

FOR SALE

■ For Sale Running Ashok Medical Hall with Building G+2 2150sft, 2yrs Old. Balanagar, Beside Vimal Theatre. Ph: 7981542756. [HA-31815]

■ Good Condition 2 Years Old Tread Mill (GYM Walking Machine) For Sale. Contact: 7207607851 / 9440845250. [H-793698]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-799709]

BUSINESS OFFER

■ మా ఆర్గానిక్ గొర్రెల & మేకల పెంపకం ఫార్మ్ నందు 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెట్టుబడులు కావలెను. మంత్లీ రిటర్న్స్. ఫోన్: 9390585813. [HA-14176]

■ పెట్టుబడి, అనుభవం లేకున్నా స్త్రీ/పు ఎవరైనా కార్పొరేట్ రియాల్టీ సంస్థలో బిజినెస్ మేనేజర్‌గా పార్ట్/ఫుల్ టైమ్ పనిచేస్తూ 25 వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్: 9989747897. [H-801682]

■ మీ బంగారం తాకట్టులో ఉందా. వడ్డీ చెల్లించలేకపోతున్నారా. ఎటువంటి ఫైనాన్స్‌లో ఉన్నా బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకే కొనబడును. ఫోన్: 9550606222. [H-787738]

■ మీకు హోటల్ బిజినెస్ పట్ల ఆసక్తి ఉందా? తక్కువ పెట్టుబడితో మేమిచ్చే ప్లేస్‌లో షీరో కిచెన్ ప్రారంభించి కచ్చితమైన ఆదాయాన్ని పొందండి, వివరాలకు మీ పేరు, ఏరియా వాట్సాప్ చెయ్యండి: 6309527444. [H-787733]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, ANILKUMAR S/o VAIJINATHAPPA R/o :- 4-5-139/1/A,ATTAPUR , RR - 48, TS changed my name BIRADAR ANIL KUMAR S/o BIRADAR VAIJINATHAPPA [H-801687]

■ I, IFTEKHAR UNNISA D/o GULAM SAMDANI R/o :- 8-1-346/11/2, TOLICHOWKI , HYD - 08, TS changed my name IFTEQUAR SULTANA W/o MOHAMMED ALEEM UDDIN [H-801688]

OLD AGE HOME

■ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్రూం, మేడిపల్లి / ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. Ecil, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083, 7981467036, 9391039990, [H-804763]

■ ఈశ్వర్ హోం కేర్ సర్వీస్ 24 గం॥లు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకోవడానికి ఇంటి/వంట పనికి పని మనుషులను పంపబడును. ఫోన్: 9704723300 / 8790713300 [H-799815]

■ అప్సాన హోమ్ కేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్న వారికి 24 గంటలు సేవలు చేయబడును.అనుభవం గల అటెండర్‌లను మీ ఇంటికి పంపించబడును. ఫోన్: 8125015291 [HA-14169]

■ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్/ హోంకేర్ సర్వీస్: 24 గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి, ఇంటి, వంట పని చేయుటకు మీ ఇంటివద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీ/పు॥లను పంపించగలము. సెల్: 8186828067, 8977263124. [W-1220996]

TOURS & TRAVELS

■ SVS టూర్స్ & ట్రావెల్స్ వైష్ణోదేవి, నేపాల్, నర్మదా పుష్కర్, చార్‌ధామ్, అమర్‌నాథ్, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ యాత్రలకొరకు సంప్ర: 9030123243 / 7386579123. [H-799776]

■ [illegible] [HA-13607]

Wanted

■ రిసెప్షనిస్ట్ / డాక్టర్ అసిస్టెంట్ (Male) కావలెను. అర్హత: డిగ్రీ కొసల్య క్లినిక్ @ దిల్‌సుఖ్‌నగర్. ఫోన్: 9885864182. [H-799817]

■ ప్రముఖ Ware House లో డెలివరీ బాయ్స్ & IT కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల ఎగ్జిక్యూటివ్స్, సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్, (M/F) Sly: 15k to 35k, కన్సల్టెన్సీ కాదు. ఫోన్: 7995444426, 8688932443 [HA-13619]

■ జాబ్ గ్యారంటీ 18–50 మహిళలు / పురుషులు మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఫ్రీ రూమ్+భో+జీ: 25000/– వరకు 9966310431 / 8886733008. [H-799818]

■ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), టీమ్ లీడర్స్, ఏజెంట్స్ మరియు టెలికాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ + కమిషన్ Qly: 10th- డిగ్రీ. ఫోన్: 9493775398 [H-787818]

■ మాస్టర్ (జెంట్స్) టైలర్స్ కొరకు కటింగ్ మాస్టర్ మరియు కారిగర్ కావలెను. @ టోలిచౌకి ఏరియా,హైదరాబాద్. సంప్రదించండి: 9440343609/ 8121857605 [H-804817]

■ అనుభవం గల సూపర్‌వైజర్లు - జీతం: 15 వేలు, హౌస్ కీపింగ్ బాయ్స్ - జీతం: 14 వేలు, లక్డీకాపూల్ ఆఫీస్‌లో పనిచేయుటకు కావలెను. ఫోన్: 23215566/ 9100222333 [H-787822]

■ సూపర్‌వైజర్లు కావలెను. హైదరాబాద్‌లో గల కంపెనీకి క్రషర్స్‌లో అనుభవం గల సూపర్‌వైజర్లు కావలెను. Ph: 9704699042, 7330784488 [H-804824]

■ ప్రముఖ బిల్డర్స్ & డెవలపర్స్ ఆఫీస్‌లో పనిచేయుటకు అకౌంటెంట్ (F) కావలెను. శంషాబాద్. ఫోన్: 9951406969 [H-787821]

■ ఇంటిలో పని చేయుటకు ఆడ వంట మనిషి, పనిమనిషి కావలెను. మాదాపూర్, మంచి జీతం. ఫోన్: 7330743622 [HA-31819]

■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20–40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-799717]

■ పేషెంట్‌కేర్, ఇంటిపని, వంటపని, బేబీకేర్ అర్జెంటుగా కావలెను. జీతం: 15–20 వేలు టైమ్ 8 HRS & 24 HRS రూం+మీల్స్ ఫ్రీ. ఫోన్: 9515471502 / 9182887092. [HA-31808]

■ ఘట్‌కేసర్‌లో ఇంజినీరింగ్ కాలేజీ నందు బస్సులు నడుపుటకు 5 సం॥లు హెవీ లైసెన్స్ గల డ్రైవర్లు కావలెను. కొండాపూర్, బోడుప్పల్, అజీజ్ నగర్ ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9951530159. [HA-1356]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు DGM, GM, CGM, DD's Team లీడర్స్ (M.F), రిటైర్డ్ & VRS, LIC ఎంప్లాయీస్, హౌస్ వైఫ్స్ పార్ట్/ఫుల్ టైమ్ చేయుటకు కావలెను. 8309098197 [H-1241979]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీతం: 18k. ఫోన్: 9160900024 / 9640400073. [H-799854]

■ సన్‌రైజ్ హోమ్ కేర్ : పేషెంట్ కేర్, బేబీకేర్, ఇంటి, వంట పని 24 గం॥ చేయుటకు కేర్‌టేకర్స్ కావలెను. మహిళలు, పురుషులు. భోజనం+రూం ఫ్రీ. జీ॥ 15K-20K వేలు. Ph: 8801821210 [HA-14988]

■ LIC లో ఫుల్ టైం/ పార్ట్ టైం ఏజెంట్స్ కావలెను. నెలకు 50,000 కంటే ఎక్కువ సంపాదించండి. కనీస విద్యార్హత 10th పాస్ & 18 సం॥లు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, రిటైర్ అయిన వారు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులకు చక్కటి అవకాశం. వివరాలకు సంప్ర: 8919135109. [H-787812]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-799715]

■ దిల్‌సుఖ్‌నగర్, మూసారాంబాగ్ పరిసర ప్రాంతాలలో నివసించు వయస్సు 30 సం॥లోపు, హెల్పర్లు, హౌస్ కీపింగ్ కై కావలెను. ఫోన్: 9000779933. [HA-2917]

■ అప్సాన హోమ్ కేర్! పెద్దవారికి సేవ చేయుటకు పేషేంట్ కేర్‌టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 18 – 25 వేలు, రూం+భోజన సౌకర్యం కలదు. ఫోన్: 8125015291. [HA-14170]

■ మెహిదీపట్నం - అత్తాపూర్ రోడ్డులో జ్యోతినగర్ నందు కారు డ్రైవర్ & ఇంట్లో పనిచేయుటకు ఆడ మనిషి కావలెను. విడివిడిగా లేదా భార్యాభర్తలు అయినా అభ్యంతరం లేదు. ఫోన్: 9885890222 / 8777414309. [HA-1309]

■ Wanted Commercial Vehicle Driver for Ashok leyland in Shamirpet Turkapally Contact number : 9866886688 [HA-5831]

■ Required Diploma or ITI Freshers / Experienced People to Work in Shadnagar. Contact: 8309080693 / 9346621357 [H-799783]

■ Work for Reputed insurance Company as Consultant, work from home, Good income opportunity. Suitable for RTD/VRS/Govt/Pvt sector and for housewives. Ph: 8790754633 [HA-5010]

■ Wanted Male Academic Principals, Vice Principals, incharges and Female Telecallers Qualification Any Degree/P.G, Age Limit: Male: 25 to 45 years. Female: 21 to 45 years, Salary: 10,000/- to 40,000/-. Location: Dilshuknagar, HYD. Contact: 9100069434 [G-5162]

■ Wanted Delivery Boys to Work in Dental Lab at Sanathnagar, Time 9 am to 8 pm, salary: 15000+petrol, Ph: 9989001234 [HA-3663]

■ Req. ITI Fitters/ Dip. Mech/ECE candidates for Electronic Industry, Hardware Park, Hyderabad. Ph:9625064269/ 8341181182. [HA-31816]

■ Required Experience Sales Person Helper Office Boy For Reputed Jewellery Store At Abids Hyderabad. Ph: 9281441009 [HA-247]

■ Wanted Paediatrician, ENT Surgeon, Hospital Administrator, Marketing Manager For Sri Ram Multi Speciality Hospital - Ongole. Whatsapp C.V ✆ 98495 95190 [O-192111]

■ Electric 3Wheeler Dealership Requires Sales Manager & Sales Executive (2-5yrs 3W Sales Experience) & Receptionists (Female) with 2-3yrs Automotive Sales. Rajendernagar, Hyd. Ph: 9030054412 [HA-13621]

■ Wanted Graphic Designers (Banjarahills) & SAP Coordinators (PP & MM)- Sanathnagar. Contact: 8522932468 / 9000950038. [HA-31804]

■ Mylabs is looking for the following positions in Boduppal, Hyderabad. Marketing Executives freshers salary 12-15K+ Incentives + Petrol allowances, X-Ray Technicians Experience 1-2 years. Salary Upto 20K. Contact: 8106112401 [W-1264905]

■ Milk Packing Operator Sids Farm Attractive Salary Package @ Shabad, TS. Ph: 8309080683 / 9346621357, Email: hr@sidsfarm.com [H-799781]

■ Required Auto Rickshaw Transportation From Shadnagar to Chegur Daily Service Products. Contact: 8309080683 [H-799780]

FACULTY TEACHERS

■ Wanted Qualified And Experienced Teachers For Primary and Middle School - English, Social Studies, Science, Math's, Computer & Biology. Hard Copy of Resume Should Be Submitted in Office Before 20th March 2024. Little Flower School (CBSE), Uppal, Hyd-39. Ph. 7673960153 Principal [H-804765]

■ SAGE SCHOOL (CBSE) Uppal Road, Medipally requires Experienced Administrators, Front Office Executives, Student Counselors, Accountant, Passionate Teachers for all classes & subjects including Art, Computer, Skating. Attractive salary. Walk - in - interview on 16/03/24 to 18/03/24 from 9am to 3pm. 9010802229 / 9908783168 hr@sageschool.edu.in [HA-5801]

■ Wanted Exp Teachers For All Subjects From Nursery - X For E/M, School & Office Incharge, Principal, PR, Aaya @ Yusuf Guda. Call: 9951552066, 040- 23833841 [H-804907]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : జతపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453